


# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

శనివారం,12 జులై 2025

8 పేజీలు


## వరద నీరు చేరడంతో దాచారం
## రహదారులు బంద్



**కుక్కునూర్,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని దాచారం గ్రామ సమీపంలో గుండేటి వాగులోకి గోదావరివరదరావడంతో రహదారులుశుక్రవారం ఉదయం నుంచి నిలిచిపోయాయి ఆ గ్రామం నుండి గోమ్ముగూడెం సీతారాంపురం నెమలి పేట అరవపల్లి రాయికుంట పాత దాచారంకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. చుట్టూ తిరిగి రావాలి అంటే చాలా ఇబ్బందిగా ఉందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పెరుగుతున్న
# గోదావరి ఉధృతి

- భద్రాచలం వద్ద శనివారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం
- జిల్లా స్థాయిలో 1800 233 1044 నెంబర్‌తో కంట్రోల్ రూమ్
- కుక్కునూరు,వేలేరుపాడులో కూడా కంట్రోల్ రూమ్‌లు
- ఎవ్వరు నదిలోకి వెళ్లవద్దు - ఈతకు వెళ్లడం,చేపలు పట్టడం వంటివి చేయరాదు

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** భద్రాచలం వద్ద గోదావరి నదికి శనివారం మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉన్నందున అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు. ప్రమాద హెచ్చరిక జారీ చేసిన వెంటనే ముంపు ప్రభావం ఉన్న ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని జంగారెడ్డిగూడెం ఆర్డీఓని కలెక్టర్ ఆదేశించారు. గోదావరి నదికి వరద ఉధృతి దృష్ట్యా ప్రజలెవ్వరూ నదిలోకి వెళ్లవద్దని, ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటివి చేయవద్దన్నారు. ప్రసవ సమయానికి దగ్గరలో ఉన్న గర్భిణీలను దగ్గరలోనిసామజిక



- తరువాయి 2లో..



## ముంపు ప్రాంతాల్లో
## ముందస్తు చర్యలు

- ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఐటిడిఏ పివో

**వేలేరుపాడు,మేజర్‌న్యూస్ :** జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు గోదావరి వరద ముంపు ప్రాంతాల్లోశుక్రవారం ఐటిడిఏ పివో రాములనాయక్ పర్యటించారు. వరద ప్రభావిత గ్రామాలైన లచ్చిగూడెం, గొమ్ముగూడెంలలో గ్రామాస్తులతో మాట్లాడి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. దాచారం ఆర్‌అండ్‌ఆర్ కాలనీల్లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలిరావాలని గ్రామస్తులకు ఆయన తెలియజేశారు. వీరి వెంట కుక్కునూరు తహశీల్దారు కె.రమేష్ బాబు ఉన్నారు.

## 'గూడెం' రైల్వే స్టేషన్‌కు
# మహర్దశ

- నా తొలి ప్రధాన్యత తాడేపల్లిగూడెం అసెంబ్లీ అభివృద్ధి : కేంద్ర మంత్రి వర్మ





**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** రూ.45 కోట్ల వ్యయంతో తాడేపల్లి గూడెం రైల్వే స్టేషన్ అభివృద్ధి చేస్తున్నామని కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం తాడేపల్లి గూడెం రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. గతంలో 27కోట్లు నిధులు మంజూరు చేశామని ఇంకా తాడేపల్లి గూడెం స్టేషన్ అభివృద్ధి కోసం మరో18 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించామని కేంద్ర మంత్రి వర్మ పేర్కొన్నారు. రైల్వే స్టేషన్ అభివృద్ధి పనుల్లో నాణ్యతను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. త్వరలో తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్‌లో వందే భారత్ రైలు హైదరాబాదు విశాఖపట్నం ప్రయాణానికి

- తరువాయి 2లో..




## పెరుగుతున్న గోదావరి వరద
## నీట మునిగిన ఎద్దువాగు వంతెన

**వేలేరుపాడు, మేజర్‌న్యూస్ :** గోదావరి వరద ఉధృతి వలన ఎద్దువాగు వంతెన నీట మునిగింది.దీంతో సుమారు 15 గ్రామాలకు రోడ్డు రాకపోకలు స్తంభించాయి.భద్రాచలం వద్ద శుక్రవారం సాయంత్రానికి వరద నీటి మట్టం 37 అడుగులకు చేరుకుంది.కట్కూరు ,కోయిదా, యడవల్లి,కాసారం,చిట్టెంరెడ్డి పాలెం,ఎర్ర తోగు,టేకూరు తదితర గ్రామాలకు రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో వంతెన వద్ద మర పడవ సహాయంతో ప్రయాణికులు దాటుతున్నారు.వరద ఉధృతంగా ప్రవహిస్తుండటంతో తీర ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ డివి సత్యనారాయణ కోరారు.అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూంనెంబర్ 8328696546కు సమాచారం అందజేయాలని తెలియజేసారు. మరో వైపు వేలేరుపాడు, కుక్కునూరు మండలాలకు కలుపుకొని నిర్మించిన గుండేటి వాగువంతెనవరదకునీట మునిగింది. దీంతో ప్రయాణికులు కొర్లకుంట గ్రామం మీదుగా చుట్టూ తిరిగి రెండు మండలాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు.భద్రాచలం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక 43అడుగులకు వరద చేరినట్లైతే మరికొన్ని గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతాయి.ముందస్తుగా అధికారు లు అప్రమత్తమై వరద పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. నిత్యవసర వస్తువులను అందుబాటులో ఉంచారు.శనివారం ఉదయానికి సుమారు 40 అడుగులకు భద్రాచలం వద్ద నీటిమట్టంచేరుకోవచ్చుని రెవిన్యూ,పోలీస్ అధికారులు సహాయక చర్యల్లో నిమగ్న మైయ్యారు.

## పరిశ్రమలకు సోలార్
## విద్యుత్ ఆలోచన చేయాలి

- విద్యుత్ భారం తగ్గించుకునేందుకు వీలు : జిల్లా కలెక్టర్ నాగరాణి



**తణుకు,మేజర్‌న్యూస్:** తణుకు రూరల్ మండలం తేతలి రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఇరగవరం మండలం కె.ఇల్లందలపర్రు వాన్‌బారీ మెట్ ఫార్మా తణుకు ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ ఇండస్ట్రీని శుక్రవారం సందర్శించారు. ఈ పరిశ్రమలను సందర్శించిన సందర్భంలో యాజమాన్యంతో మాట్లాడుతూ కార్మికుల రక్షణ కొరకు చేపట్టిన రక్షణ చర్యలపై ఆరా తీశారు. పరిశ్రమలకు నిర్దేశించిన రక్షణ చర్యలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. తొలుత రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ను సందర్శించి స్పిన్నింగ్ మిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రా మెటీరియల్ ఎక్కడినుంచి వస్తుంది, ఏదైనా సబ్సిడీ ఉంటుందా అని ఆరా తీశారు. రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, తేతలిలో రూ.130 కోట్ల పెట్టుబడితో ఫేజ్-1 కింద అధునాతన వార్పింగ్ ,సైజింగ్ సిస్టమ్‌లతో అనుసంధానించబడిన 64 ఎయిర్-జెట్ లూమ్‌లతో కూడిన అత్యాధునిక నేత సౌకర్యాన్ని

- తరువాయి 2లో..

# గంట వ్యవధిలో పోగొట్టుకున్న బ్యాగ్ అందజేసిన పోలీసులు



**ఏలూరు,మేజర్ న్యూస్:** గంట వ్యవధిలో బాధిత విద్యార్థిని ఆటోలో ప్రయాణం చేస్తూ బ్యాగ్ పోగొట్టిన సమాచారం అందుకున్న ఏలూరు మూడవ పట్టణ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు వారి సిబ్బంది ఆ బాధిత విద్యార్థినికి బ్యాగ్ ను అందచేశారు. సాంకేతిక పరిజ్ఞానం,పోలీసులు స్పందనాత్మక చర్యల ద్వారా సాధ్యమైన సత్కార్యానికి మరో ఉదాహరణగా పోలీసు స్టేషన్ సిబ్బంది వేగవంతమైన చర్యతో ఓ విద్యార్థిని విలువ కలిగిన వస్తువులతో కూడిన బ్యాగ్‌ను గంట వ్యవధిలోనే తిరిగి అప్పగించినారు. సాయంత్రం 5 గంటల సమయంలో,సి.ఆర్.రెడ్డి మహిళా కళాశాలలో డిగ్రీ చదువుతున్న పామర్తి వెంకట కృష్ణవేణి అనే విద్యార్థిని, కళాశాల నుంచి కొత్త బస్టాండ్ వద్ద దిగేటప్పుడు ఆటోలో తాను తీసుకువచ్చిన బ్యాగ్‌ను మర్చిపోయింది.బ్యాగ్ విలువైన గ్రహించిన బాధితురాలు వెంటనే ఏలూరు మూడవ పట్టణ పోలీసులను సంప్రదించారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించి,విద్యార్థిని ఎక్కిన ఆటోను గుర్తించారు. ఆటో డ్రైవర్‌ను గుర్తించిన పోలీసులు అతడిని సంప్రదించగా,పోలమూరు నాగేశ్వరరావు అనే ఆటో డ్రైవర్ తన వాహనంలో బ్యాగ్ ఉన్నదని చెప్పారు. వెంటనే పోలీసులు అతని వద్దకు వెళ్లి బ్యాగ్‌ను స్వాధీనం చేసుకొని, బాధిత విద్యార్థిని పామర్తి వెంకట కృష్ణవేణికి గంట వ్యవధిలోనే సురక్షితంగా అందజేశారు.ఈ సందర్భంగా బాధిత విద్యార్థిని,ఆమె కుటుంబ సభ్యులు పోలీసులు చేసిన వేగవంతమైన చర్యకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# రోటరీ అధ్యక్ష కార్యదర్శులుగా ఆత్మూరి రమ,కె.జే ఎల్ ఎస్ కుమారి





**నర్సాపురం, మేజర్ న్యూస్:** ఈనెల 13న రోటరీ క్లబ్ నర్సాపురం నూతన అధ్యక్ష కార్యదర్శులను అధికారికంగా ప్రకటించనున్నారు. అధ్యక్షురాలుగా ఆత్మూరి రమ, కార్యదర్శిగా కే జే ఎల్ ఎస్ కుమారి,కోశాధికారి వి సమత ఆదివారం సాయంత్రం 6 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. పట్టణంలోనివైయన్ కళాశాల పీజీ సెమినార్ హాల్లో ఈ కార్యక్రమం నిర్వహించనున్నట్లు పూర్వ ప్రెసిడెంట్ జి సత్యవతి, రోటరీ మేజర్ డోనార్ కోట్ల రాంకుమార్,పూర్వ అసిస్టెంట్ గవర్నర్ తోట శ్రీనివాస్ బాబు తెలియ చేశారు.రోటరీ గవర్నర్ 2026 బి27 ఆర్ టి యన్ గుత్తికొండ శ్రీరామ్ ముఖ్య అతిధి గా హాజరవుతారన్నారు. ఈ సంవత్సరం పదోవ తరగతి, ఇంటర్ ఐఐటీ,నీట్ లలో ఉత్తమ ర్యాంకులు సాధించిన వారికి నగదు బహుమానం,సన్మానం, చేస్తామని, భవిష్యత్తు ప్రణాళిక రూపొందిస్తామన్నారు. సంజ్యూస్ ఆర్ట్ అకాడమీ వారిచే సంస్కృతిక కార్యక్రమలు నిర్వహించ బడతాయన్నారు.

## అమ్మవారికి చీర ,సారెలు సమర్పించిన మహిళలు





**కైకలూరు,మేజర్ న్యూస్,** ముఖ్యంగా ఆధ్యాత్మిక సాధనకు ఆషాడం పవిత్రమైన మా సంఘ గ్రామాలలో సందడిగా ఉంటుంది. ఈ నెల రోజులు గ్రామ దేవతల పేరుతో వెలసిన అమ్మవారిని తమ ఇంటి ఆడపడుచు గా భావించి పసుపు కుంకుమలతో చీరలు, సారెలు, బోనాలు, పొంగళ్ళు పెద్ద ఎత్తున మహిళలు సమర్పిస్తారు. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామం శ్రీ పెద్దింట్ల అమ్మవారి దేవస్థానం ఈరోజు ఆషాడ మాసం శుక్రవారం కావడంతో కొల్లేటికోట గ్రామస్తులు,భక్తులు అమ్మవారికి సారె సమర్పించారు. భక్తులకు కార్యనిర్వహణాధికారి కూచిపూడి శ్రీనివాస్ స్వాగతం పలికి ఆలయ ఉప ప్రధానార్చకులు,సప్తపతి పారాయణ దారుడు,అర్చకులు,ఆలయ సిబ్బంది స్వాగతం పలికి కుంకుమ పూజలు,విశేష పూజలు చేయించి ఆశీర్వదించి అమ్మవారి రవిక కుంకుమ గాజులు, ప్రసాదాలు సమర్పించారు. అమ్మవారి చల్లని దీవెనలు గ్రామాల్లో ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు.

# నేడే బాలు స్మృతి సంగీత విభావరి

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** వేల పాటలు పాడి తెలుగు భాషను శైలిని కాపాడటం లో శ్రీ పతి పండితరాద్యుల బాలసుబ్రమణ్యం తనదైన ముద్రను వేశారని ఎస్ పి బాలు కళా మిత్రమండలి సభ్యులు పాలడుగుల సతీష్ అన్నారు.బాలు స్మృతిలో అనే శీర్షికతో శనివారం సాయంత్రం బీవీ ఆర్ కళా కేంద్రంలో తెలుగు సినీ సంగీత సుమధుర వాహిని సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేశామని పట్టణ, పరిసర గ్రామాల ప్రజలు హాజరై సంగీత కార్యక్రమాన్ని అశ్వాదించాలని కోరారు. మరో సభ్యుడు గాయకుడు శరత్ మాట్లాడుతూ ఆ పాత మధురాలు,పాత పాటల ప్రేమికుల కోసం బాలు జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. మరో గాయకుడు తణుకు రాజు మాట్లాడుతూ కారణ జన్మలైన ఎస్‌పి బాలు పాడినన్ని పాటలు ఎవ్వరూ పాడలేరని,దశాబ్దాల కాలంలో తన గాత్రంతో బాలు తెలుగు ప్రజలను అలరించారని అన్నారు.

## ఫోటోగ్రాఫర్లకు అత్యాధునిక టెక్నాలజీ పై అవగాహన సదస్సు

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెంలో ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రాఫర్లకు కొత్త కెమెరాలు టెక్నాలజీ, అత్యాధునిక లెన్స్ లు ఫోటోగ్రఫీలో మెలకువలు పై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. మొదటిగా ప్రెసిడెంట్, చైర్మన్, సెక్రెటరీ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఫ్యూజీ ఫిల్మ్ కంపెనీ వారు ఫోటోగ్రాఫర్లకు అవగాహన కల్పించారు. వ్యాపార అభివృద్ధికి నూతన టెక్నాలజీ మరింత ఉపయోగపడతాయన్నారు.ఈ కార్యక్రమంలో తాడేపల్లి గూడెం నియోజకవర్గంలో ఫోటోగ్రాఫర్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆంధ్ర తమిళనాడు స్టేట్స్ హెడ్ రూపేష్ , టెక్నికల్ ఎవెంజర్స్ విజయ రెడ్డి ,ఎక్స్ అంబాసిడర్ తీరు పాల్గొన్నారు. ఫ్యూజింగ్ ఫిలిం వర్క్ షాప్ కి వచ్చిన మేనేజ్మెంట్ వారికి మెమెంటో ఇచ్చి శాలువా కప్పి సత్కరించిన ది తాడేపల్లిగూడెం ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ చైర్మన్ మరడాని రాము, అధ్యక్షులు కాపాక గంగాధర్, సెక్రెటరీ అయితం ప్రసాద్, తూర్పుగోదావరి పశ్చిమగోదావరి జిల్లా అసోసియేషన్ని కూడా సత్కరించడం జరిగింది. ఫోటోగ్రాఫర్స్ అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ చైర్మన్ ఎం.రాము ప్రెసిడెంట్ కే గంగాధర్, సెక్రటరీ అయితం ప్రసాద్,ట్రెజరర్ మండా పవన్, వైస్ ప్రెసిడెంట్ మురళి,భాను ప్రసాద్,జాయింట్ సెక్రెటరీ పడాల శ్రీను,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

## గంజాయి నిర్మూలన కొరకు రైళ్లలో తనిఖీలు : ఎఎస్పి

**ఏలూరు,మేజర్న్యూస్ :** గంజాయి అక్రమ రవాణా నిర్మూలన కొరకు ప్రత్యేక కార్యచరణ ద్వారా తనిఖీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఏలూరు రైల్వే స్టేషన్ లో అదనపు ఎస్పీ ఆధ్వర్యంలో రైలులో తనిఖీలు నిర్వహించిన ఏలూరు జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు. రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా దిశానిర్దేశంలో,ఈగల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రవి కృష్ణ ఆదేశాలను అనుసరిస్తూ గంజాయి అక్రమ రవాణా నివారణ కొరకు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పలు రైలు లలో తనిఖీలు నిర్వహించిన పోలీసు అధికారులు.ఈ క్రమంలో, ఏలూరు జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివకిషోర్ ఆదేశాల మేరకు, ఏలూరు రైల్వే స్టేషన్ పరిధిలో ఒరిస్సా వైపు నుంచి వస్తున్న రైళ్లలో ప్రత్యేక తనిఖీలను జిల్లా పోలీస్ అధికారులు నిర్వహించారు.ఈ తనిఖీల్లో ఏలూరు జీఆర్పీ ఎస్ఐ సైమన్, ఆర్ఎస్ఐ ఉదయ భాస్కర్, హెడ్ కానిస్టేబుల్ సూర్య చక్ర, ఆర్పీఎఫ్ పోలీస్ సిబ్బందిసమగ్రంగా తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ సూర్య చంద్రరావు మాట్లాడుతూ, విద్యా సంస్థల పరిసరాలలో యువతకు భద్రత కల్పించడం, వారి భవిష్యత్తును రక్షించడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.ఏదైనా అనుమానాస్పద చట్ట విరుద్ధ కార్యకలాపాలు గమనిస్తే వెంటనే 1972 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# పెరుగుతున్న గోదావరి ఉధృతి

మొదటిపేజి తరువాయి

ఆరోగ్య కేంద్రాలకు తరలించాలని, ముంపు ప్రభావం ఉన్న ప్రాంతాలలోని గర్భిణీలు, వృద్దులు,పిల్లలు, విభిన్న ప్రతిభావంతులను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అవసరమైన టార్పాలిన్లు సిద్ధం చేయాలన్నారు. జిల్లాస్థాయిలో 1800 233 1044 నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, కుక్కునూరు, వేలేరుపాడు మండల కేంద్రాలలో కూడా కంట్రోల్‌రూమ్ ఏర్పాటుచేయడం జరిగిం దన్నారు. అవసరమైనటార్పాలిన్లుసిద్ధంచేసి,ప్రజలకు అందించాలన్నారు. దాచారం ఆర్అండ్ఆర్ కాలనీలో వరదపునరావాస కేంద్రం ఏర్పాటుచేసి,వరద నిర్వాసితులకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని, వైద్య శిబిరాలను కూడా ఏర్పాటుచేయాలన్నారు. పునరావాస కేంద్రంలో త్రాగునీరు, టాయిలెట్ల సౌకర్యం కల్పించాలని, వాటర్ ట్యాంకర్లు సిద్ధం చేయాలన్నారు. అత్యవసర సమయంలో వినియోగం నిమిత్తం మోటార్ బోట్లు, గత ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాలకు నియమించిన ప్రత్యేక అధికారులు ఆయా మండలాలలో ఎటువంటి ఆస్థి, ప్రాణ నష్టాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలనీ కలెక్టర్ ఆదేశించారు.

వరద పునరావాస కేంద్రాలలో వినియోగం నిమిత్తం నిత్యావసర సరుకులు, కాయగూరలు సిద్ధం చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వరద ఉధృతితో ముంపునకు గురైన కుక్కునూరు మండలం గొమ్ముగూడెం గ్రామాల ప్రజలను ముందు జాగ్రత్త చర్యగా దాచారం లోని ఆర్. అండ్ ఆర్ కాలనీకి కుక్కునూరు తహసీల్దార్ కె. రమేష్ కుమార్ తరలించారు.

# ‘గూడెం’ రైల్వే స్టేషన్‌కు మహర్దశ

మొదటిపేజి తరువాయి

అందుబాటులో ఉండే విధంగా, వందేభారత్‌తో రైలుకు గూడెంలో హాల్టి లభిస్తుందని ఆయన ప్రకటించారు. దీనిపై రైల్వే శాఖ మంత్రితో కూడా మాట్లాడినట్లు చెప్పారు. ఇప్పటికే తాడేపల్లిగూడెం ప్రాంతానికి మూడు ఆరోబీలు ఒక ఆర్యుబి మంజూరు చేశామని పేర్కొన్నారు. నాలుగు బ్రిడ్జిలు ఒక నియోజకవర్గానికి మంజూరు చేయడం విశేషం అన్నారు. నరసాపురం అరుణాచలం స్పెషల్ ట్రైన్ వారాంతపు రైలు ఏర్పాటుకు మంచి స్పందన లభించింది అని పేర్కొన్నారు. వీరవాసరం రైల్వేస్టేషన్‌లో అరుణాచలం రైలుకు త్వరలో హాల్టు లభిస్తుందని వెల్లడించారు.

తన సొంత నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసును ఈ సందర్భంగా కేంద్రమంత్రి బొలిశెట్టి శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈతకోట తాతాజీ సురేష్ రెడ్డి, పాలూరు వెంకటేశ్వరరావు, పుల్లా బాబి పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు సోలార్ విద్యుత్ ఆలోచన చేయాలి

మొదటిపేజి తరువాయి

స్థాపించడం జరిగిందని యాజమాన్యం వివరించారు.ఈ పరిశ్రమలో 150 మంది సభ్యులకు ఉపాధిని అందిస్తున్నట్లు తెలిపారు. రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లో తన రెండవ అతిపెద్ద బెడ్ లినెన్ తయారీ యూనిట్‌ను స్థాపించడం ద్వారా భారతదేశపు వస్త్ర రంగానికి నాయకత్వం వహించనున్నట్లు తెలిపారు.అన్ని విషయాల గురించి ప్లాంట్ హెడ్ ముత్యాల వివిఎస్‌న్ మూర్తి వివరించారు.

ఈ సందర్భములో కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వము తరుపునుంచి అన్ని సహాయసహకారాలు అందిస్తామని తెలియజేసారు.ఈ సందర్భంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్ జాయింట్ మేనేజింగ్ డైరక్టరు ముళ్ళపూడి నరేంద్రనాథ్, రామభద్ర ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పి.ఎస్.ఆర్.ఎల్ రాజు,వాన్‌బారీ మెట్ ఫార్మా కంపెనీ ప్లాంట్ హెడ్ ముత్యాల వివిఎస్‌న్ మూర్తి, ఉన్నారు.

# ప్రేమ, పట్టుదల, బాధ్యతల నడుమసాగే అందమైన ప్రేమకథ జయం

సోమవారం నుంచి శనివారం వరకు
రాత్రి 8 గంటలకు మీ జీ తెలుగులో !




రాజమండ్రి..మేజర్ న్యూస్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఎల్లప్పుడూ వినోదం పంచే ఛానల్ జీ తెలుగు. ఊహించని మలుపులు, ఆసక్తికర కథనాలతో సాగే సీరియల్స్తో ఆకట్టుకుంటోన్న జీ తెలుగు సరికొత్త సీరియల్ 'జయం' తో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రేమ, మోసం, పట్టుదల, బాధ్యతల నడుమ సాగే సరికొత్త ప్రేమ కథతో రూపొందుతున్న సీరియల్ జయం. జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొంటూ ఎలా ముందుకు సాగాలో తెలిపే స్ఫూర్తివంతమైన కథతో ఈ సీరియల్ ప్రేక్షకుల ముందుకు రానుంది. ఆకట్టుకునే కథతో రానున్న జయం, జులై 14న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు రాత్రి 8 గంటలకు, మీ జీ తెలుగులో! జయం సీరియల్ కథ మాజీ బాక్సర్ రుద్రప్రతాప్(శ్రీరామ్ వెంకట్), పేదింటి అమ్మాయి గంగావతి(వర్షిణి) జీవితాల చుట్టూ తిరుగుతుంది. రుద్ర తన సోదరుడి మరణం, చెరగని గాయాలతో కూడిన గతంతో సతమతమవుతుండగా, పేదరికం, తల్లి అనారోగ్యం, తండ్రి బాధ్యతారాహిత్యంతో గంగ జీవితం దినదిన గండంగా సాగుతుంది. వీరిద్దరూ ఎలా కలుస్తారు? వారి మధ్య ప్రేమ చిగురిస్తుందా? గతాన్ని అధిగమించి ముందుకు వెళ్లగలరా? అనే ప్రశ్నలకు సమాధానం తెలియాలంటే జీ తెలుగులో సోమవారం నుంచి శనివారం వరకు రాత్రి 8 గంటలకు ప్రసారమయ్యే జయం సీరియల్ తప్పకుండా చూడాల్సిందే. ప్రముఖ నటుడు శ్రీరామ్ వెంకట్ మాట్లాడుతూ, "జయం ఒక ప్రత్యేకమైన కథ, ఇది ఇప్పటివరకు నేను పోషించిన పాత్రలకు భిన్నమైనది. బాక్సింగ్ కోచ్గా రుద్ర పాత్రలో నటించడం నాకు సవాలుగా, అదే సమయంలో ఉత్సాహంగా అనిపించింది. మా నటీనటులు, సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. ప్రేక్షకులు ఈ ధారావాహికను తప్పకుండా ఆదరిస్తారని ఆశిస్తున్నాం," అన్నారు.జయం సీరియల్ జులై 14 నుంచి ప్రతి సోమవారం నుంచి శనివారం రాత్రి 8 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానుంది. ఈ సీరియల్ ప్రారంభంతో ఇతర ధారావాహికల ప్రసార సమయాల్లో స్వల్ప మార్పులు ఉంటాయి. జులై 14 నుంచి, చామంతి రాత్రి 8:30 గంటలకు, జగద్ధాత్రి రాత్రి 9 గంటలకు ప్రసారమవుతాయి. దయచేసి జీ తెలుగు ప్రేక్షకులు గమనించగలరు.

## ఆటో యూనియన్ సభ్యులు నిబంధనలు పాటించాలి : ఎస్ఐ పవన్ కుమార్



పోలవరం,మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శ్రీ చైతన్య ఆటో యూనియన్ సభ్యులతో పోలవరం ఎస్సై పవన్ కుమార్ సమావేశం నిర్వహించారు. ఆటో యూనియన్కు చెందిన డ్రైవర్లందరితో ప్రత్యేకంగా మాట్లాడిన ఎస్సై ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ వాహన ఇన్సూరెన్స్, ఫిట్నెస్ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతాయని అటువంటి చర్యలు చట్టరీత్యా శిక్షార్హమని హెచ్చరించారు.రాత్రి సమయంలో అనుమానాస్పదంగా సంచరించే వ్యక్తులు లేదా ఆటోల ద్వారా మత్తు పదార్థాలు (సారా గంజాయి) రవాణా చేయడాన్ని తాము గమనిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. అటువంటి చర్యల గురించి సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. ప్రజల భద్రత కోసం డ్రైవర్ల సహకారం ఎంతో అవసరమని ఎస్సై పవన్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో ప్రెసిడెంట్ తాళ్లపూడి చంద్రరావు కోశాధికారి కొత్తపల్లి నాగరాజు ఆటో యూనియన్ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## పూడికతీత పనులు పరిశీలించిన కమిషనర్



నర్సాపురం, మేజర్ న్యూస్ : స్థానిక 21వ వార్డులో జరుగుతున్న డ్రైనేజీ పూడికతీత పనులను మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య శుక్రవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగు సమస్యలు లేకుండా చేయడానికి డ్రైనేజీ పూడిక తీత పనులు చేపట్టామని చెప్పారు.

మురుగు నీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని, తద్వారా ప్రజలు అంటూ రోగాల భారిన పడకుండా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ పాత్రుడు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తగ్గుముఖం పట్టిన జనాభా పెరుగుదల




పెనుగొండ, మేజర్ న్యూస్ : భారత ప్రభుత్వం వారి యువజన వ్యవహారములు, క్రీడ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వారధి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా శుక్రవారం పెనుగొండలో విశ్వతేజ డిగ్రీ కళాశాల సెమినార్ హాల్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెనుగొండ సబ్ ఇన్స్పెక్టర్ కొప్పిశెట్టి గంగాధర్ విచ్చేసారు,సబ్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జనాభా పెరుగుతున్నప్పటికీ,మన ఆంధ్రప్రదేశ్లో మాత్రం జనాభా పెరుగుదల తగ్గుముఖం పట్టిందని, దానికి ముఖ్య కారణం నేటి యువత ఎక్కువ శాతం నిరుద్యోగిత కలిగి వివాహమైన తర్వాత ఆర్థిక స్థితిగతులు మెరుగు పడకపోవడం వలన సరైన ఆర్థిక ప్రణాళికను ఏర్పాటు చేసుకోలేక సంతానాభివృద్ధికి దూరంగా ఉండుట కారణం చేత జనాభా పెరుగుదలలో లోటుపాట్లు వస్తున్నాయని అన్నారు.న్యాయవాది మద్దింశెట్టి వెంకటేష్ మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం ను సుమారు వంద దేశాలు పైబడి ఈరోజు జరుపుకుంటున్నాయని, జనాభా పెరుగుదలతో పాటుగా దేశ ఆర్థిక పురోగతి కూడా మెరుగుపడేలా, యువతకి సంపూర్ణ ఉద్యోగ కల్పనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పాటుపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వతేజ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ్,డిగ్రీ కళాశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ సూర్యనారాయణ,వారధి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కామాక్షి రవి సిన్హా, కామాక్షి లావణ్య,కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## శాకంబరి అమ్మవారి అలంకరణ





పాలకొల్లు,మేజర్ న్యూస్: మండలంలో భాగ్యేశ్వరం గ్రామం నందు గల కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆషాడ మాసం సందర్భంగా శాకంబరి అవతారం అలంకరణలో భాగం గా కాయకూరలతో అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. గ్రామంలో గల ప్రతి ఒక్క కుటుంబం అమ్మవారికి చీర శారీలను తీసుకువచ్చి భక్తిశ్రద్ధలతో పూజించి భక్తిని చాటుకున్నారు, సుమా రు300మంది భక్తులకు సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు,

## కేపీ పాలెంలో సుపరిపాలన తొలి అడుగు



మొగల్తూరు,మేజర్ న్యూస్ : మండలం లోని కెపి పాలెం నార్త్,కెపి పాలెం సౌత్లో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికినియోజకవర్గ తెలుగు దేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు ముఖ్యఅతిథిగా హాజర య్యారు. మొగల్తూరు మండల అధ్యక్షులు గుబ్బల నాగరాజు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు పర్యవే క్షణలో ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి సమస్యలు తెలుసుకొని, వాటిని పరిష్కరించడమే లక్ష్యమని తెలిపారు.ప్రతి వర్గానికి న్యా యం జరిగేలా, ప్రతి ప్రాంతానికి నిధులు అందేలా, ముఖ్యంగా తాగునీరు, రోడ్లు, రేషన్, ఉపాధి, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పూర్వపు గ్లోరీకి తీసుకువెళ్ళే ప్రయత్నం చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో చినిమిల్లి రాధా కృష్ణ,బొక్క పెద్దిరాజు,రంభాస్కరరావు,లక్కు శీను,మోహన్, కె సత్యన్నారా యణ,పాలరాంబాబు,నాగిడి రాంబాబు, గుడిపాటి వరదరాజు, యాండ్ర గంగరాజు, కవురు సుబ్రమణ్యం,బొక్క రామస్వామి, యండ్రా స్వామి,తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నరసాపురంలో ఐ.ఐ.ఐ.టి ఏర్పాటు చేయాలి

– జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు 'ముద్దాడ '



నరసాపురం,మేజర్ న్యూస్: నర్సాపురంలో ఐఐటి ఏర్పాటు చేయాలని ఆర్ కృష్ణయ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముద్దాడగణేష్ భవాని యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం ఆర్డీవోదాసి రాజుకి వినతి పత్రం అందజేసారు. గత ప్రభుత్వంలో నూతన రాజధాని నిర్మాణంలో భాగంగా 13 జిల్లాలుగా ఉన్న రాష్ట్ర ని 26 జిల్లాలుగా ఏర్పాటు చేశారు.అందులో భాగంగా గత 100 సంవత్సరాల క్రితం నుండి డివిజన్ అండ్ పార్లమెంటు ప్రదేశంగా కొనసాగిన నరసాపురంని జిల్లాల విభజన సమయం లో ఇక్కడ ఏర్పాటు చెయ్యవలసిన జిల్లా కలెక్టర్లు ముఖ్య కార్యాలయాలు అన్ని కూడ భీమవరానికి తరలించి తీరప్రాంత ప్రజలకు చాలా అన్యాయం జరిగిందని,అప్పుడు ఆర్ కృష్ణయ్య జాతీయ బీసీ సంక్షేమ సంఘం. ఆధ్వర్యంలో సుమారు 40 రోజుల పాటు వివిధ రూపాలలో నిరసన కార్యక్రమాలు చేపట్టిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం డెల్టా ప్రాంతాన్ని ప్రజలను గుర్తించి నరసాపురంలో ఐఐఐటీ ని ఇక్కడ నూతనంగా ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాని కోరుతున్నామ ని వినతి పత్రంలో పేర్కొన్నారు.గతంలో ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా ఉండగా అప్పటి ప్రభుత్వం ఒంగోలు. ఇడుపులపాయ. శ్రీకాకుళంలో నూతన ఒగా ఐఐఐటీలు ఏర్పాటు చేశారు అని అన్నారు.

# వరద పునరావాస కార్యక్రమాలలో అలక్ష్యానికి తావులేదు

– ప్రాణ,పశు నష్టం జరగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలి

– అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి



ఏలూరు,మేజర్ న్యూస్ : జిల్లాలో గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో వరద ప్రభావిత గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు యుద్ధప్రాతిపదికపై తరలించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.గోదావరి వరద ఉధృతిపై తీసుకోవలసిన చర్యలపై శుక్రవారం సాయంత్రం సంబంధింత అధికారులతో కలెక్టర్ అత్యవసర టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ గోదావరి వరద ఉధృతి నేపథ్యంలో మొదటి ప్రమాద హెచ్చరిక ముంపు ప్రాంతాలలైనా కుక్కునూరు మండలం లచ్చిగూడెం, గొమ్ముగూడెం గ్రామ ప్రజలను తక్షణమే దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీకి తరలించాలన్నారు. పునరావాస కేంద్రాలకు తరలించేందుకు అవసరమైన ట్రాక్టర్లను యుద్ధప్రాతిపదికన సిద్ధంగా ఉంచాలన్నారు.ఇదే సమయంలో రెండవ ప్రమాద హెచ్చరిక ప్రభావితమయ్యే ముంపు గ్రామాల ప్రజలను కూడా అప్రమత్తం చేయాలన్నారు. ముఖ్యంగా నిండు గర్భిణీలను, వయోవృద్ధులను, తీవ్ర అనారోగ్యంతో ఉన్నవారిని సమీప సిహెచ్ సి లకు తరలించాలన్నారు. వరదల మూలంగా ఎటువంటి ప్రాణ, పశు నష్టం జరగకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. పునరావాస కార్యక్రమాలలో భాగంగా పునరావాస కేంద్ర ంలో విద్యుత్ సౌకర్యం, జనరే టర్ అందుబాటులో ఉంచాల న్నారు. త్రాగునీటి ఇబ్బంది లేకుండా అవసరమైన ట్యాం కర్లను కూడా అందుబాటులో ఉంచాల న్నారు. పునరావాస కేంద్రంలో వంట సామగ్రి, నిత్యావసర వస్తువులను అందుబాటులో ఉంచుకోవా లన్నారు. అవసరం మేరకు కూరగాయలను అందుబాటులో ఉంచేందుకు మార్కెటింగ్ శాఖ సిద్ధంగా ఉండాలన్నారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో వరద సహాయ పునరావాస కార్యక్రమాలకు అవసరమైన టార్పాలిన్లు, బోట్లు , లైఫ్ జాకెట్లు, గజఈతగాళ్లను, మంచి సామర్థ్యం కలిగిన సిబ్బందితో కూడిన రోప్ పార్టీలు అందుబాటులో ఉంచాలన్నారు. పునరావాస కార్యక్ర మాల నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యానికి తావులేదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఆపదలో ఉన్న కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన మంత్రి పార్థసారథి



నూజివీడు,మేజర్న్యూస్: పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు కేటాయించిందని, అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహని ర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. నూజివీడు మండలం తూర్పు దిగవల్లి గ్రామానికి చెందిన బి, నాగరాజుకుటుంబానికి రూ:01,లక్ష, ఎల్, ఓ, సి, పత్రాన్ని అందించిన మంత్రి కొలుసు పార్థసారథి,ఈ గ్రామానికి చెందిన బి,నాగరాజు కుటుంబ సభ్యులు అనారోగ్యంతో సరైన వైద్యం అందక ఆర్థికంగా బాధ పడుతున్నామని, విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి చికిత్స కోసం, ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు ఉదయం మంత్రివర్యులు కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా, కేవలం ఒక గంటలో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,1 లక్ష, రూపాయల ఎల్,వో,సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రపంచ జనాభా సమస్యలపై అవగాహన పెంచడానికి హెచ్ఓడి డాక్టర్ పి.రత్న మేరీ మార్గదర్శకత్వంలో 1-3 బి.ఎ.సాంఘిక శాస్త్ర విద్యార్థులు జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకున్నారు. డాక్టర్ సిస్టర్ మెర్సీ ప్రిన్సిపాల్ ఈ దినోత్సవ ప్రాముఖ్యత గురించి మాట్లాడారు. డాక్టర్ సిస్టర్ సునీలా రాణి వైస్ ప్రిన్సిపాల్ అధిక జనాభా వల్ల కలిగే ప్రభావాలను,దాని గురించి కొన్ని వాస్తవాలను వివరించారు.ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర విభాగం వ్యాస రచన,వక్తృత్వం, పోస్టర్ పెయింటింగ్ వంటి వివిధ పోటీలను నిర్వహించి, సర్టిఫికెట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి దాదాపు 1200 మంది విద్యార్థులు,బోధనా సిబ్బంది హాజరయ్యారు.

# పేద విద్యార్థినికి గ్లోబల్ సపోర్ట్ ఆర్గనేజేషన్ చేయూత

– ఇంటర్లో చేరేందుకు ఫీజు చెల్లింపునకు దాతల ద్వారా సహకారం



తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ : గురు పౌర్ణమి సందర్భంగా పరంజ్యోతి బ్లూసమ్స్ స్కూల్లో పేరెంట్స్ మీటింగ్ లో గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికళ,ట్రస్టీ చెన్న జనార్దన్ రావు పాల్గొన్నారు. అక్కడ పదవ తరగతి చదివిన నిరుపేద కుటుంబానికి చెందిన హర్షిత రోహిణి తన ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో సర్టిఫికెట్ లు లేక ఇంటర్మీడియట్ లో జాయిన్ అవుటకు ఇబ్బంది పడుతున్న సమాచారం తెలిసింది. దీనితో ఫీజు చెల్లించాలని గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికళ ను విద్యార్థిని హర్షిత రోహిణి కోరింది.సుమారు 59 వేల రూపాయలు పెండింగ్ లో ఉండగా, స్కూలు యాజమాన్యం దుర్గాప్రసాద్ తదితరులు మంచి మనసుతో ఈ అమ్మాయి మంచి మంచి మార్కులతో పాసైనందున ఫీజు మీరు ఇవ్వగలిగినంత ఇచ్చి సర్టిఫికెట్ తీసుకెళ్లమని చెప్పడం జరిగింది. దీనితో దాతలు రాజా గాయత్రి 22వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా అది యాజమాన్యానికి చెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవడం జరిగింది. పేరెంట్స్ మీట్ లో త్రికళ మాట్లాడుతూ అందరూ మంచి పనులు చేయాలని, ఎదుటివారికి సమాజంలో స్త్రీ భర్త నిరాధారణకు గురి చేసినప్పుడు స్త్రీ బాధ్యత తీసుకుని పిల్లలకు భవిష్యత్తును ఇవ్వడానికి ఎక్కువ బాధ్యత తీసుకునే సంఘటనలు మనం చూస్తున్నామన్నారు. అటువంటి వారికి సహాయపడటానికి ముందుకు రావాలని, అప్పుడే సమాజం బాగుపడుతుందని వివరించారు. మన స్వార్థం మనం చూసుకొని సమాజాన్ని పట్టించుకోక పోతే అది మంచి పద్ధతి కాదని,అందరూ ఒకరు సహాయ సహకారాలు అందించుకోవాలని త్రికళ కోరారు. చెన్న జనార్దన్ రావు మాట్లాడుతూ హర్షిణి మంచి మార్కులతో పదో తరగతి పాస్ అయిందని భవిష్యత్తులో మరింత బాగా చదవాలని ఆమెకు ఫీజు రాయితీలో యాజమాన్యం పూర్తి సహాయ సహకారాలు అందించినందుకు దుర్గాప్రసాద్కి కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు హర్షిణి, ఆమె తల్లి త్రికళ కు,రాజా గాయత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో దొరబాబు రాజేష్ మాస్టర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబానికి రూ:2.50, లక్షల ఎల్ఓసి

– అందజేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి



అగిరిపల్లి,మేజర్ న్యూస్ : పేదల మెరుగైన వైద్యం కోసరం ప్రభుత్వం వేల కోట్లు వెచ్చించిందని,,అపత్కాలంలో ఉన్న నిరు పేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని రాష్ట్ర గృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఆగిరిపల్లి మండలం సింహాద్రి అప్పారావు పేట గ్రామానికి చెందిన ఎమ్. సీతామహాలక్ష్మీ కుటుంబానికి రూ:2.50,లక్షల. ఎల్,ఓ,సి, పత్రాన్ని శుక్రవారం మంత్రి అందజేశారు. మహాలక్ష్మీ అనారోగ్యంతో ఆర్థికంగా బాధ పడుతున్నామని, విజయవాడలో ఒక ప్రవేటు హాస్పటల్లో చికిత్స పొందుతున్నారని వారి చికిత్స కోసం, ఆర్థిక సహాయం కోసం వారి కుటుంబ సభ్యులు మంత్రి కొలుసు పార్థసారథి దృష్టికి తీసుకురాగా, కేవలం 1 గంటలో మెరుగైన చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,2.50, లక్షల రూపాయల ఎల్, వో,సి మంజూరు పత్రాలను కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా ఎల్,ఓ,సిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో మోసపోవద్దు



కొయ్యలగూడెం రూరల్ మేజర్ న్యూస్ షాపుల వద్ద ఎరువులు, పురుగు మందులు ,విత్తనాల, కొనుగోలు చేసిన రైతులకు యజమానులు తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని మండల అగ్రికల్చర్ వ్యవసాయ అధికారి పోసిరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో మందుల షాపు యజమానులు రైతులకు బిల్లులు ఇవ్వడం లేదని తమ దృష్టికి వచ్చిందని , షాపుల వద్ద నల్ల స్టాక్ బోర్డ్ నిర్వహణ ప్రతి ఒక్క షాపు యజమాని తప్పనిసరిగా వివరాలను పొందుపరచాలని అన్నారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులను, విత్తనాలను అమ్మాలని,నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బిడ్డకు బిడ్డకు మధ్య రెండు నుండి మూడు సంవత్సరాల వ్యవధి ఉండాలి



పాలకొల్లు,మేజర్ న్యూస్: లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం నవ్య జీవన్ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ ప్రపంచ జనాభాలో అధిక శాతం ఒకరు తో కుటుంబ నియంత్రణ పాటిస్తున్నారని. దీనిని ఇద్దరూ లేక ముగ్గురు పిల్లలు ఉండేలా కుటుంబ వ్యవస్థ మారాలని అలాగే బిడ్డకు బిడ్డకు మధ్య రెండు సంవత్సరాల వ్యవధి ఉండేలా చూసుకోవాలని ఇలా చేసుకోవడం వల్ల తల్లి ఆరోగ్యం బిడ్డ ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. మాల ఎన్ గర్భనిరోధక మాత్రలు. కండోమ్ వాడుట.ఐయూడి వేసుకో నుట. అంతర ఇంజక్షన్లు చేయించుకొనుట. తదితర గర్భనిరోధక పద్ధతులు ఉపయోగించుకుని బిడ్డకి బిడ్డకి మధ్య ఎడమ పాటిం చాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తర ణాధికారి గుడాల హరిబాబు. పీహెచ్ఎన్ పి.ఎలిజిబెత్. సూపర్వైజర్ ఎన్కేఅమలేశ్వర రావు.ఏఎన్ఎంలు. ఎంఎల్హెచ్పిలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు,

# సర్పంచ్ దంపతుల ఆమరణ దీక్ష భగ్నం





**– త్వరలోనే స్కూల్ విషయంలో విచారణ : తహసీల్దార్ హామీ**

**పెనుమంత్ర,మేజర్‌న్యూస్ :** మా స్కూల్ మాకు కావాలి అంటూ పెనుమంత్ర గ్రామ సర్పంచ్, ఆమె భర్త శుక్రవారం ఉదయం తహసీల్దార్‌కార్యాలయం వద్ద తలపెట్టిన ఆమరణ నిరాహార దీక్షా ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు, దీక్ష కోసం వేసిన వేదిక, షామియానా,కుర్చీలను ఆ ప్రదేశం నుండి తొలగించారు. దీంతో సర్పంచ్ దంపతులు, ఎల్.ఈ. స్కూల్ విద్యార్థులు, వారి పేరెంట్స్, వివిధ సంఘాల నాయకులు, పరిసర ప్రాంతాలనుండి వచ్చిన వైసీపీ నేతలు తహసీల్దార్ కార్యాలయం సింహ ద్వారం (ప్రధాన గుమ్మం) వద్ద బైటాయించి నినాదాలు చేశారు.

సుమారు నెల రోజులుగా ఈ పాఠశాల లోని పిల్లలను మరో పాఠశాలలో విలీనం చేయడానికి వ్యతిరేకంగావివిధ దశల్లో ఉద్యమం జరుగుతున్నా అధికారులుఉదాసీనంగా ఉన్నారని, ఇప్పుడు చేపట్టిన దీక్ష నుభగ్నం చేశారని, తమకు న్యాయం చేసే వరకు ఈ ప్రాంగణంలో ఉంటామని తహసీల్దార్ వై రవికుమార్, ఎస్ఐ. కే. స్వామి లకు వారంతా స్పష్టం చేశారు.ఇంత సమస్యకు కారణం అయిన ఎం ఈ ఓ వచ్చి, సమాధానం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. కాగా ఆయన వ్యక్తిగత కారణం తో సెలువు పెట్టినట్టు ఎస్ ఐ. అన్నారు.రెండు రోజుల్లో ఎంక్వయిరీ. తహసీల్దార్ హామీ:గంటకు పైగా వ్యతిరేక నినాదాలతో తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణం హోరు ఎత్తగా, సమస్యగురించి లోపల నుంచి చర్చలకు పిలుపు రాగా, తహసీల్దార్ ఛాంబర్ లో జెడ్పి టిసి కర్రి గౌరి సుభాషిణి, పెనుమంత్ర గ్రామ సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక, వైసీపీనాయకులు గూడూరి పెద్ది రాజు, భూపతి రాజు శ్రీనివాస రాజు, కర్రి వేణుబాబు, సత్తి వెంకట రెడ్డి, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం అధ్యక్షులు బత్తుల విజయ్ కుమార్, డాక్టర్ మునిబాబు తదితరులు లోపలికి వెళ్లారు.సమస్య గురించి అందరి నుండి పూర్తిగా తెలుసుకొన్న తర్వాత, ఈ సమస్యపై విద్యాశాఖతో కాకుండా మరో శాఖ అధికారు లచేతఎంక్వయిరీ చేసి, న్యాయం చేస్తానని తహసిల్దార్ రవికుమార్ హామీ ఇచ్చారుదీంతో ప్రస్తుతం చేస్తున్న ఉద్యమాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు గ్రామ సర్పంచ్, నాయకులు తెలిపారు.

# మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి




**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక బిఆర్ఆర్ అండ్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ,పీజీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం మాదకద్రవ్యాల వ్యతిరేకత అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ ఎస్సై జి జే ప్రసాద్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత క్రమశిక్షణ,ఉన్నత లక్ష్యాలను సాధిం చుటకు విద్యాలయాలలో విద్యనభ్యసించి మంచి భవిష్యత్తును ఏర్పరుచు కోవాలని, కానీ కొన్ని అసాంఘిక శక్తుల ప్రలోభాలకు లోనై యువత నల్లమందు లాంటి మాదకద్రవ్యాలు మత్తులో తమ జీవితాలను ,వారి కుటుంబాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. కళాశాల సెక్రటరీ కే.వీ సీతారామరాజు మాట్లాడుతూ డ్రగ్స్ మహమ్మారి కరోనా వైరస్ కన్నా ప్రమాదకరమైనదని అందుచేత యువత మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టుటకు ప్రభుత్వము తగిన చట్టాలు అవగాహన కార్యక్రమాలు చేరుపెడుతున్నాయని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వ రరావు మాట్లాడుతూ యువత నేర ప్రవృత్తితో కూడిన దొంగతనాలు, సంఘవిద్రోహక చర్యలు సమాజంలో విలువలు కోల్పోయి దుష్ప్రవర్తనతో ప్రవర్తిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏడవల్లి బ్రదర్స్ కళాజాత బృందం చే మాదక ద్రవ్యాల వినియోగం వాటి దుష్ప్రభావాలపై బుర్రకథ రూపంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు పాలకొల్లు పట్టణ ఎస్సై జి.జే ప్రసాద్, ఏఎస్ఐ ఎస్.మారలింగం,ఇతర పోలీసులు సిబ్బందిని దుస్సాలు వాతో సత్కరించారు.ఈ కార్యక్రమానికి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె.నరసింహారావు,ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు రాధా మాధవి రాంబాబు ప్లేస్మెంట్ అధికారులు జానకి రామయ్య, టీ. మీనా,ఇతర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

# నియోజకవర్గ ప్రజలంతా నా కుటుంబ సభ్యులు

**– ఆపదలో ఉన్న ప్రతీ కుటుంబానికి నా వంతు సహాయంగా రూ.5వేలు సహాయం**

**– రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి**




**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు నియోజక వర్గంలో తరచూగా అగ్నిప్రమాదానికి గురై ఇళ్ళు కోల్పోయి నిరాశ్రయులు అవుతున్న కుటుంబాలను చూసి చలించిన మంత్రి ఇకనుండి అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ప్రతీ కుటుంబానికి తన వంతు తక్షణ సహాయంగా రూ.5 వేలు అందిస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.

ప్రమాదంలో ఉన్న కుటుంబాలను పరామర్శించి తక్షణ సాయంగా తమ సొంత నగదు రూ.5 వేలు బాదుతులకు అందిస్తానని మంత్రి కొలుసు పార్థసారథి ప్రకటించారు, ఇక నుండి అగ్నిప్రమాదం లో దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించి ప్రమాదానికి కారణాలు వారి వివరాలు తెలుసుకొని బాధితులకు పేరు పేరునా పరామర్శి వెంటనే అధికారులకు ఇళ్ళు నిర్మించమని ఆదేశించి, పక్కా ఇళ్లు నిర్మించే బాధ్యత తీసుకుంటామన్నారు. ప్రాధాన్యతను బట్టి పక్కా ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టరు వారికి సూచిస్తామన్నారు. ప్రభుత్వం తరపున పక్కా ఇళ్లు కట్టించే బాధ్యత తమదేనని భరోసా ఇచ్చారు, అంతే గాక బి,సి. ఇతర కార్పొరేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం త్వరలో మంజూరు చేయించి ఇళ్ళు త్వరగా నిర్మించే బాధ్యత తీసుకుంటామన్నారు. నియోజ కవర్గములో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందే వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలు వెంటనే అందేలా చూస్తామన్నారు.

## టిడిపి నేత మణికంఠ రాజేష్ కుటుంబానికి మంత్రి పార్థసారథి పరామర్శ



**నూజివీడు,మేజర్ న్యూస్:** నూజివీడు మండలం పాత రావిచర్ల గ్రామానికి చెందిన సి, ఎచ్, మణికంఠ రాజేష్ గత కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో చికిత్స చేయించుకున్నారని తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చిన్నం మణికంఠ రాజేష్ పార్టీకి ఎన్నో సేవలు చేసారని అన్నారు.పార్టీ చేపట్టిన అన్ని కార్యక్రమాల్లో పాల్గొని తమ వంతు సహాయ సహకారాలు అందించారన్నారు, పార్టీకి నిబద్ధతతో పని చేసారని, క్రమ శిక్షణ కల్గిన నాయకుడని అన్నారు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి గత 40 ఏళ్ల నుండి ఎన్నో సేవలు చేసిన నాయకుడని గుర్తు చేశారు, ఇలాంటి నాయకులకు పార్టీ కష్టకాలంలో ఆదుకుంటుందని మంత్రి అన్నారు, ఆరోగ్యం జాగ్రత్త అని రాజేష్‌కు చూసించారు,ప్రభుత్వం తరపున అందే సహాయ సహకారాలు అందించే బాధ్యత నాది అని భరోసా ఇచ్చారు, అంతే గాక వివిధ కార్పొరేషన్ నుండి కొంత ఆర్థిక సహాయం త్వరలో మంజూరు చేయించాలని అధికారులకు అదేసించారు.

## తెలుగు గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం



**పోలవరం,మేజర్ న్యూస్** ఇంటర్ బోర్డు కమిషనర్ ఉత్తర్వులు, డీవీఈవో ఆదేశాల మేరకు ఏలూరు జిల్లా పోలవరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న తెలుగు అధ్యాపకుల పోస్టును గెస్ట్ అధ్యాపకునిగా భర్తీ చేయను న్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.సజిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయాల నుండి ఎంఏ తెలుగులో కనీసం 50 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు ఈ పోస్టుకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొ న్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 15వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు కళాశాల కార్యాలయంలో తమ దరఖాస్తులను సమర్పించాలని ప్రిన్సిపాల్ కె.సజిని విజ్ఞప్తి చేశారు.

## పునరావాస కేంద్రంలో విద్యుత్ సౌకర్యం



**వేలేరుపాడు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి ఆదేశాల మేరకు దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో వరద బాధితుల పునరావాస కేంద్రంలో విద్యుత్ సౌకర్యం ఏర్పాట్లు పూర్తిచేసినట్లు ఎపిఇపిడిసిఎల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు తెలిపారు. శుక్రవారం దాచారంలోని పునరావాస కేంద్రాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసిఆయన సందర్శించారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ బాధితులకు ఆహార పదార్థాలు తయారుచేసే వంటశాలకు, పునరావాస కేంద్రంలో విద్యుత్ సౌకర్యం కల్పించామన్నారు.

అదే విధంగా దాచారం ఆర్ అండ్ ఆర్ కాలనీలో విద్యుత్ లైట్లకు విద్యుత్ సౌకర్యం కల్పించడంతోపాటు జనరేటర్‌ను కూడా అందుబాటులో ఉంచామన్నారు. ఎస్ఈతోపాటు పలువురు విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం అందేలా చర్యలు

– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



పెదవేగి,మేజర్ న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరికి తల్లికి వందనం పథకం లబ్ధి చేకూరే లాగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.సంక్షేమ పథకాల అమలుపై దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క పేదవాడికి కూడా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందేలా చేయడమే కూటమీ ప్రభుత్వం లక్ష్యమని,అయితే గత వైసీపీ ప్రభుత్వంలో చేసిన కొన్ని అస్తవ్యస్త విధానాల వల్ల అలాగే విధివిధానాలు లేకుండా ఇష్టానుసారం చేసినటువంటి మ్యాపింగ్లు వంటి సమస్యల వల్ల ఎంతోమంది అర్హులైన పేదలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చేరటం లేదని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ప్రజలకు ఉన్న సమస్యలను పరిష్కరించకుండా అనర్హులను వారి వివరాలను తారుమారు చేసి వారికి అక్రమంగా లబ్ధి చేకూర్చే లాగా చేయడం పట్లే వైసిపి నాయకులు దృష్టి సారించారని, దీనివల్ల నిజమైన అర్హులు కూడా ఎంతోమంది ఇబ్బందులు పడ్డారని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకం దెందులూరు నియోజకవర్గం లో అర్హులైన ఎంతో మంది తల్లులకు ఇప్పటికే వారి బ్యాంకు అకౌంట్లో డబ్బు జమ చేయడం జరిగిందని, అయితే సాంకేతిక కారణాలవల్ల నిజమైన అర్హత కలిగి ఉండి కూడా తల్లికి వందనం పథకం అందుకొని తల్లులను గుర్తించి ఎటువంటి వివక్ష లేకుండా రాజకీయాలు చూడకుండా భేదాలు చూడకుండా ప్రతి అర్హులైన తల్లికి కూడా తల్లికి వందనం పథకం అందించేలాగా చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో జిల్లా డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్, దెందులూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ విజయరాజు సహా పలువురు ఉన్నతాధికారులు, పలు మండలాల ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు తోపాటు సంబంధిత సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సు



నర్సాపురం, మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల సామాజిక సేవా కేంద్రం ఎన్. ఎస్.ఎస్.ల ఆధ్వర్యంలో పోలీస్ శాఖ వారిచే మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన సదస్సును శుక్రవారం నిర్వహించారు. ఈ సదస్సులో పట్టణ సర్కిల్ ఇనస్పెక్టర్ బి.యాదగిరి ముఖ్య అతిథిగా విచ్చేసి, మాట్లాడుతూ విద్యార్థులు, యువత ప్రస్తుతం మాదక ద్రవ్యాల మత్తులో ఉంటున్నారని, డ్రగ్స్ వాడకం వలన విచక్షణా రహితంగా ప్రవర్తించడం అనగా గొడవలు, కొట్లాటలు, అమ్మాయిల పట్ల అహేతుకంగా ప్రవరి ్తంచడం, డ్రగ్స్ కొనుగోలుకు దొంగ తనాలకు పాల్పడడం చేస్తుంటారని, అత్యాశ వలన బెట్టింగ్ యాప్స్,ఈ లోన్స్, ద్వారా మీరు మరింత సొమ్మును పోగొట్టుకుంటారే తప్ప దాని వలన మరిన్ని గొడవలు జరుగుతాయని అన్నారు.

ఈ సందర్భంగా పట్టణ సబ్ ఇన్స్ పెక్టర్ జయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు తగు జాగ్రత్తగా ఉండాలని,మనతో ఉన్నవాళ్లతో కూడా జాగ్రత్త వహించాలని, మీ వ్యక్తిగత విషయాలను వారికి తెలియచేయకూడదని, సంబంధాలు బాలేనపుడు వారే మనల్ని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చింతపల్లి కనక రావు,వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, డా.కమ్మిల రంగారావు, డీన్ గంధం శ్రీ రామకృష్ణ, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కొప్పి నీడి రమణ,చింతా బాల రాజు, ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్స్ చింతా సోమేశ్వరి, సాధె యాకోబు, మారుతి రావు, తదితర అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి సాగులో పాము పొడ తెగులు నియంత్రణ కోసం బేయర్ ఫెలుజిత్




ఏలూరు,మేజర్ న్యూస్: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవ శాస్త్ర రంగాలలో కీలక సామర్థ్యాలు కలిగిన ప్రపంచ సంస్థ బేయర్, వరి సాగులో పాముపోడ తెగులు నుంచి అన్ని మొక్కల భాగాలకు రక్షణ కల్పించడానికి వినూత్న శిలీంద్ర సంహారిణి అయిన ఫెలుజిత్‌ను రూపొందించినట్టు బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్ బాబు అన్నారు. ఈ ఉత్పత్తి జూలై నెల నుంచి దేశంలోని ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాలన్నింటిలో అందుబాటులో ఉంటుందని చెప్పారు.తెగుళ్లు, వ్యాధుల నుంచి పెరుగుతున్న సవాళ్లతో వ్యవసాయ రంగం పోరాడవలసి వస్తున్న పరిస్థితుల్లో.. నేలలో ఉద్భవించే ఈ నిరంతర వ్యాధిని రైతులు ఎదుర్కొనే విధానాన్ని మార్చడానికి పెన్ఫ్లూఫెన్, టెబుకోనజోల్‌లను కలిపిన ప్రత్యేకమైన ఫార్ములాతో సిద్ధంగా ఉందన్నారు. దీనిని వినియోగిస్తే దాని ద్వంద్వ చర్య ద్వారా మొక్క దేహం అంతటా పాముపోడ తెగులు పెరుగుదలను సమర్థవంతంగా నిరోధిస్తుందన్నారు. రైతులకు పంట దిగుబడి నాణ్యతను పెంచే నమ్మకమైన పరిష్కారాన్ని అందిస్తుందన్నారు.

ప్రస్తుత మార్కెట్ ప్రమాణాల కంటే రెండు రెట్లు ఎక్కువ ఉండే ఉన్నతమైన సామర్థ్యాన్ని ఒక్క బేయర్ ఫెలుజిత్ స్ప్రే అందిస్తుందన్నారు. రైతులు అనేక రకాలను వినియోగించాల్సిన అవసరం, భారం లేకుండా సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను సాధించవచ్చునని చెప్పారు. రైతులకు అత్యంత ప్రభావవంతమైన పరిష్కారం ఫెలుజిత్ , ఇది వారి వ్యవసాయ పద్ధతులను క్రమబద్ధీకరిస్తూనే పోడ తెగులుపై అద్భుతమైన నియంత్రణను అందిస్తుందన్నారు. ఈ వినూత్న విధానం ప్రభావవంతమైన నియంత్రణను నిర్ధారించడమే కాకుండా అప్లికేషన్ సామర్థ్యాన్ని మెరుపరచడం ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని చెప్పారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ ర్యాలీ



ఏలూరు, మేజర్ న్యూస్ : ఏలూరులో ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం ఏలూరు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా. జాన్ అమృతం ఆధ్వర్యంలో డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నుండి ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా జాన్ అమృతం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జూలై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భముగా వివిధ ప్రచార కార్యక్రమాలు జరుపుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం థీమ్ ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం, గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం, అంతరం అవసరమని, దీన్ని ప్రజలలోకి తీసుకెళ్లడానికి, వివిధ ప్రచార కార్యక్రమాలు, జిల్లా వ్యాప్తంగా, బ్యానర్లు, పోస్టర్లు, మీడియా ఉపయోగించి జిల్లా వ్యాప్తంగా వారం రోజులపాటు జరుపుకో వడం జరుగుతుందన్నారు. తల్లి కావడానికి సరైన వయసు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండుటకు వివాహ వయస్సును ఆడవారికి 21 సంవత్సరాలు మగవారికి 25 సంవత్సరాలు పాటించాలన్నారు. తల్లి బిడ్డ ఆరోగ్యం గా ఉన్నప్పు డే దేశం సౌభాగ్యముగా ఉంటుందని వివరించారు. ఈ కార్యక్ర మంలో జిల్లా ఇమ్మునైజేషన్ అదికారి డా.షోబా ,డా ప్రదీప్తి ,స్టాటిస్టికల్ అధికారి, ఇతర అధికారులు,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాల పోడూరుకు తరలింపు

పెనుమంట్ర, మేజర్ న్యూస్ : మార్టేరు (నెగ్గిపూడి)లో పూర్వ ఆల్ఫా కాన్వెంట్ భవనాల్లో కొనసాగిన మహాత్మా జ్యోతి రావు పూలే బాలుర గురుకుల పాఠశాల ను పోడూరు గ్రామంలోకి తరలించి నట్టు ప్రిన్సిపాల్ పద్మ శుక్రవారం తెలిపారు. ఈ విద్యా సంవత్సరం నుండి గురుకుల పాఠశాలపోడూరులోని కర్నల్ డి.ఎస్.రాజు పోలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలోని భవనాల్లోకి మారినట్టు ఆమె అన్నారు. పాత మార్టేరులోని ఆల్ఫా స్కూల్ లోని భవనంలో వసతులు విద్యార్థుల తరగతుల, హాస్టల్ నిర్వాహణకు ఇబ్బందిగా ఉన్నందున ప్రభుత్వఅనుమతితో తరలించినట్టు ప్రిన్సిపాల్ పేర్కొన్నారు.

## ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ



నర్సాపురం, మేజర్ న్యూస్: ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ జనాభా దినోత్సవ అవగాహన ర్యాలీ శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోప్రభుత్వ ఆసుపత్రి డెర్మటాలజిస్ట్ డా.రామకృష్ణ మాట్లాడుతూ పుట్టిన బిడ్డ దీర్ఘాయుషుతో ఆరోగ్యకరమైన జీవితం పొందాలంటే భార్య భర్తలు ఇద్దరికీ పుట్టబోయే పిల్లల కొరకు ముందస్తు ప్రణాళిక అవసరం, కుటుంబ నియంత్రణ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. అనతరం డా.చందన ప్రియాంకా మాట్లాడుతూ ప్రతి కాన్పుకి బిడ్డకు బిడ్డకు మధ్య 2 నుండి 3 సంవత్సరాలు ఎడమ తీసుకోవడం వలన తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అనంతరం డా.భారతి మాట్లాడుతూ కొంతమంది ఇంటికి వారసుడు కావాలని ఆడపిల్లలను పురిటిలోనే చిదిమేస్తున్నారు. ఐసిటిసి హెల్త్ కౌన్సెలర్ జేసు ప్రసాద్ బాబు మాట్లాడుతూ బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమకు తీసుకోవలసిన పద్దతులు పై అవగాహన కొరకు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో భార్య భర్తలు ఇద్దరు కౌన్సిలింగ్ తీసుకోవడం మంచిది,బిడ్డకు బిడ్డకు మధ్య ఎడమకు తీసుకోవలదానికి కండోమ్ వాడడం ఎంతో ఉత్తమమైన పద్దతి అని,ఎటువంటి దుష్పరిణామాలు ఉండవని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ సూపరింటెండెంట్ జ్యోతి,హెడ్ నర్స్ ప్రమీల, హెడ్ నర్స్ బాల నాగమ్మ, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ జగదీష్ స్టాఫ్ నర్స్ చిట్టి స్వరాజ్యం ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కళాశాలలో పరిణామాలపై యాజమాన్యం స్పందించాలి : అఖిలపక్షం



నర్సాపురం,మేజర్ న్యూస్ : స్థానిక బిజిబిఎస్ మహిళ కళాశాలలో పార్ట్ టైం అధ్యాపకులుగా పనిచేస్తున్న నలుగురు సిబ్బందిని ఆ కారణంగా అసత్య ఆరోపణలతో తొలగించారని గత 15 రోజులుగా కళాశాల ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్న పాలకవర్గంగాని, గవర్నింగ్ బాడీ సభ్యులు గాని స్పందించకపోవడం దారుణమని అఖిలపక్ష సభ్యులు అన్నారు. శుక్రవారం కళాశాల గేటు ముందు వీరంతా సమావేశమై జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. కళాశాల యాజమాన్యం ప్రెసిడెంట్ నులి రమణమూర్తి,ట్రెజరర్ తుమ్మలపల్లి వీరభద్రం, కరస్పాండెంట్ నూలి వెంకటనారాయణ రావు, అలియాస్ శ్రీనివాస్ అనే వారు ఎవరు కనీసం మానవతా దృక్పథంతో కూడా స్పందించడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్య ఇలాగే కొనసాగితే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఇప్పటికైనా యాజమాన్యం చారిత్రక నేపథ్యం కలిగిన కళాశాలలో జరుగుతున్న ఈ పరిణామాలపై విచారణ చేపట్టాలన్నారు. కాలేజీ పూర్వపు గవర్నింగ్ బాడీ మెంబర్ కోట్ల రామ్ కుమార్,రాష్ట్ర బహుజన కులాల ఐక్యవేదిక జనరల్ సెక్రెటరీ చింతపల్లి గురు ప్రసాద్, జిల్లా సిపిఎం పార్టీ నాయకులు కవరు పెద్దిరాజు,ఆంధ్రప్రదేశ్ మత్స్యకార హక్కుల పరిరక్షణ కమిటీ అధ్యక్షులు గాది నెహ్రూ,ఉభయగోదావరి జిల్లాల పేట్రియాటిక్ డెమోక్రటిక్ సంఘసెక్రటరీ దీపాటి శివప్రసాద్,ఐద్వ జనరల్ సెక్రటరీ పుగాకు పూర్ణ,మదర్ తెరిస్సా దివ్యాంగుల సంక్షేమ సంఘం ప్రెసిడెంట్ చిక్కాల నాగశ్రీనివాస్,ట్రెజరర్ నాగరాజు,ఎంఆర్పిఎస్ జిల్లా సెక్రెటరీ శేఖర్ బాబు,నెంబర్ జేమ్స్ అఖిలపక్ష కమిటీ నాయకులు పిడి రాజు, బిల్లు బ్రదర్స్,రాష్ట్ర స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ పంజా రాజేష్,పలువురు నరసాపురం పెద్దలు, కళాశాల నలుగురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నీట్,యూజీ,ఐఐటిలో ర్యాంకులు సాధించిన నర్సాపురం విద్యార్థులు





నర్సాపురం, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన దర్శి సురేష్ ,విజయ కుమారీ దంపతుల కుమారుడు శ్రీతేజ్ కేటగిరి ర్యాంక్ 453 ఆల్ (ఇండియా ర్యాంక్ 16579) సాధించి ఐఐటీలలో తన సీటును సంపాదించాడు. 10వ తరగతి వరకు నర్సాపురంలోనే విద్యాభ్యా సం కొనసాగింది. ఇంటర్ వెలివెన్నులో చదివి తన మొదటి ప్రయత్నంలోనే ర్యాంక్ సాధించినాడు.తేజ తల్లి విజయ్ కుమారి మున్సిపల్ స్కూల్లో టీచర్ కాగా తండ్రి ప్రవేటు స్కూల్లో పని చేయు చున్నారు.అదేవిధంగా గొల్ల సువర్ణ రత్నం ,వనజ దంపతుల కుమారుడు గొల్ల జెఫ్రీ నీట్, యుజి నందు రాష్ట్రస్థాయి ర్యాంక్ 508,(నేషనల్ ర్యాంక్ 14496) మొదటి ప్రయత్నంలోనే సాధించినాడు.పదోవ తరగతి స్థానికంగా చదివి ఇంటర్మీడియట్ విజయవాడలో పూర్తి చేశారు. తల్లిదండ్రులు ఆసుపత్రిలో వైద్యా ఉద్యోగం చేయు చున్నారు.వీరిని స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడినాయకర్, ఎంఈఓలు పుష్ప రాజ్యం, జాన్ ప్రభాకర్ ,దళిత క్రైస్తవ నాయకులు సుధీర్ మోహన్,దీపాటి జానకిరాజు,నల్లిమిల్లి జోసెఫ్,సోడ దశి శ్రీధర్, బొల్లవరపు విజయ భాస్కర్ పాస్టర్ చెప్పుల ప్రకాష్ అంబేద్కర్, బొంద సాంసంగ్ రాజు, సోడ దాసి విజయానంద తదితరుల అభినందనలు తెలిపారు.ఉత్తమ ర్యాంకులు సాధించి ఇరువురికి.జూలై. 13న జరిగే రోటరీ క్లబ్ సమావేశంలో బహుమతులు అందజేయమన్నారు.

# పది టన్నుల కూరగాయలతో శాఖాంబరిగా బలుసులమ్మ తల్లి



తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: అధ్యంతం భక్తిశ్రద్ధలతో తాడేపల్లిగూడెం గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారికి శుక్రవారం శాఖాంబరి అలంకరణ జరిగింది. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర విప్ బొలిశెట్టి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరుల్లి వర్తక సంఘం సహకారంతో అమ్మవారిని10 టన్నుల కూరగాయలతో అలంకరించి పూర్వ వైభవాన్ని గుర్తు చేశారని అన్నారు. నియోజకవర్గ ప్రజలు దర్శించుకుని అమ్మవారు ఆశీస్సులు తీసుకోవాలని కోరారు. కమిటీ నెంబర్లు తలపెట్టిన దైవ కార్యక్రమానికి పట్టణ ప్రజలు జాతరకు సహాయ సహకారాలు అందించి ప్రతి ఒక్కరూ అమ్మవారి జాతర కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. శ్రీరంగం సత్యనారాయణ వారి కుటుంబ సభ్యులు నేడు భారీ అన్నదానం నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే 'చింతమనేని'





పెదవేగి,మేజర్ న్యూస్ : రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమనీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. శుక్రవారం కొప్పాక – అంకన్న గూడెం లాకుల వద్ద నుంచి పోలవరం రైట్ మెయిన్ కెనాల్ నీటిని రైతుల సాగునీటి ప్రయోజనార్థం శుక్రవారం ఉదయం శాస్త్రోక్తంగా పూజలు చేసి ఎమ్మెల్యే చింతమనేని విడుదల చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొప్పాక, అంకన్నగూడెం మధ్య ఉన్న స్లూయిజ్ నుండి తొలిసారిగా ఈ ఏడాదికి కావలసినటువంటి నీటిని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా కొప్పాక చెరువు, అంకన్న గూడెం, పినకడిమి, దుగ్గిరాల,అమ్మపాలెం,సహా ఇంచుమించు ఒట్లూరు దాకా ఉన్నటువంటి రైతాంగానికి నీటిని అందించడం జరుగుతుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు శాశ్వతంగా వాటర్ ఇస్తున్నాం అని,రాబోయే రోజుల్లో కూడా పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రబీకి కూడా నీళ్ళిస్తా అని,తద్వారా 365 రోజులు నీటి కొదువ లేకుండా చేయటానికి రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి,ఇరిగేషన్ శాఖ మంత్రి రామానాయుడుకి ప్రత్యేకంగా రైతాంగం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఇరిగేషన్ అధికారులు, రైతులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గూటాలలో శాకాంబరీ అలంకారంలో విజయ కనకదుర్గ అమ్మవారు





పోలవరం,మేజర్ న్యూస్ : పోలవరం మండలం గూటాల గ్రామంలో అఖండ గోదావరి నదీ తీరాన భక్తులకు ఆశ్రయదాయినిగా వెలిశిన శ్రీ విజయ కనకదుర్గ దేవి ఆలయంలో ఆషాఢ మాసం సందర్భంగా భక్తిశ్రద్ధలతో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని శాకాంబరీ దేవిగా భక్తులు వైభవంగా అలంకరించారు. అమ్మవారికి ఆషాఢ మాస సారెగా గ్రామస్తులు చీరలు,గాజులు, పసుపు, కుంకుమ, స్వీట్లు సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు భక్తిశ్రద్ధలతో సామూహిక లలితా సహస్రనామ పారాయణ నిర్వహించారు. స్థానికులు ,భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## జనాభా పెరుగుదల వల్ల నిరుద్యోగ సమస్య



కైకలూరు,మేజర్ న్యూస్, స్థానిక వై వి ఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరులో శుక్రవారం నాడు అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ జనాభా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శ్రీలత అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జనాభా పెరుగుదల వల్ల నిరుద్యోగత పెరగటం ఆహార ధాన్యాలు కొరత వంటి అనేక సమస్యలు వస్తాయని దేశ ప్రజల తలసరి ఆదాయం కూడా తగ్గి దేశం పేదరికంలోకి వెళుతుందని అన్నారు. యువత జనాభా సమస్యలపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రవికుమార్ విద్యార్థులకు వ్యాస రచన,నృత్యాలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అడపా కేదరి,హరిప్రసాద్, వీర్రాజు,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దోమల నివారణకు గృహావరణాలను పరిశీలించిన ఆరోగ్య అధికారి



ఇరగవరం మేజర్ న్యూస్ : దోమల నివారణకు రాండమ్ పద్ధతిలో గృహావరణాలను పరిశీలించినట్లు ఆరోగ్య సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరావు చెప్పారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన 'ఫ్రై డే డ్రై డే' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. క్షేత్రస్థాయిలో కొన్నిచోట్ల డిస్కార్డ్ ప్లాస్టిక్ బకెట్లు, నీళ్ల డ్రమ్ములు, ఫ్రిజ్ వెనక నీటినిల్వల్లో ఈడీస్ లార్వాను గుర్తించినట్లు చెప్పారు.ఈ లార్వాలను నాశనంచేసి నివారణ చేయాలంటే పరిసరాలను ఎప్పటికప్పుడు పొడిగా ఉంచాలన్నారు. దీని నిర్వహణ బాధ్యతపై ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. అందరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలని చెప్పారు. పంచాయతీ కార్యదర్శి ఎస్.వి.వి. నర్సింహామూర్తి ఏర్పాటు చేసిన యాంటీ లార్వాల్ స్ప్రేయింగ్ను అయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంకిపాటి శ్రీనివాస్, మండల ఆరోగ్యాధికారి వై. మౌనిక, హెల్త్ సూపర్వైజర్ బి.వి.వి. కె.డి.ఎన్.ఎస్.ఎన్.మూర్తి, ఆరోగ్య కార్యదర్శులు ఏ.ఎన్.ఎమ్,హెల్త్ అసిస్టెంట్లు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెరుగుతున్న గోదావరి నీటమట్టం

**- అధికారులను అప్రమత్తం చేసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**- నిర్వాసితులను పునరావాస కాలనీలకు తరలించాలని ఆదేశం**



**ఏలూరు,మేజర్‌న్యూస్** : గోదావరి ఎగువన మహారాష్ట్ర, తెలంగాణ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో క్రమంగా పెరుగుతున్న వరద ఉధృతి నేపథ్యంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను అప్రమత్తం చేశారు. గోదావరి నదికి నీటిమట్టం మరింత పెరుగుతున్న నేపథ్యంలో నిర్వాసితుల పునరావాస కేంద్రాలకు తరలించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదేశించారు. గోదావరి పరీవాహక ప్రాంతాల్లో వరద ఉధృతి పెరుగుతున్నదృష్ట్యా ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ ఎప్పటికప్పుడు పరిస్థితిని ఫోన్లో మాట్లాడుతూ జిల్లా యంత్రాంగంతో సమీక్షిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులులేకుండా చర్యలుచేపట్టాలని ఎంపీ సూచించారు. వరద ఉధృతి తగ్గేవరకు ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని ఎంపీ సూచించారు. నది పరివాహక ప్రాంతాల వైపు ప్రజలు ఎవరు వెళ్లకుండా నిరంతరం గస్తీ ఉండేలా ప్రత్యేకంగా సిబ్బందికి బాధ్యతలుఅప్పగించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల కనీస అవసరాలు అయినా తాగునీరు,మందులు వంటివి అందుబాటులో ఉంచాలని ఎంపీ అధికారులకు సూచించారు. ముఖ్యంగా కుక్కునూరు, వేలేరుపాడు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, అధికారుల సూచనలు పాటించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు.

# ఏఎంసీ చైర్మన్‌గా ఆలీ?



**నరసాపురం, మేజర్ న్యూస్** : ఏఎంసీ చైర్మన్ పదవులకు గతంలో రిజర్వేషన్లు ఉండేవి కావు. అధికార పార్టీలో కీలకంగా వ్యవహరిస్తూ స్థానిక ఎమ్మెల్యే అనుచరులుగా ఉన్నవారికి ఈ పదవులు వచ్చేవి. గత ప్రభుత్వం వీటిని కూడా రిజర్వేషన్ కేటగిరీలోకి తీసుకువచ్చింది. ఇటీవల కాలంలో ఓసి అభ్యర్థికి ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చినట్లు ప్రచారం జరిగింది. అనంతరంఅనివార్య కారణాల వల్ల ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు. ఇటీవల ప్రకటించిన రిజర్వేషన్లలో నరసాపురం ఏఎంసీ చైర్మన్ పదవి బీసీ ముస్లింలకు కేటాయిస్తున్నట్లు ప్రకటన విడుదల అయ్యింది. నరసాపురంలో ముస్లింల శాతం అధికంగానే ఉన్నది. ఎప్పుడూ ఈ పదవి ముస్లింలకు దక్కలేదు. ప్రభుత్వ సలహాదారు ఎం ఏ షరీఫ్ నరసాపురం వారు కావటంతో ఈ పదవిపై పలువురు పోటీ పడుతున్నారు. వీరిలో రాజకీయంలో 25 సంవత్సరాలు అనుభవం కలిగి అందరి అభిమానం పొందే వ్యక్తి,షేక్ అలీ.సౌమ్యుడు, అంకితభావం, విధేయతకు నిదర్శనంగా నిలిచే ఆలీకి పదవి దక్కుతుందని ప్రచారం జరుగుతుంది. మాజీమంత్రి,కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు అత్యంత సన్నిహితులు రాష్ట్ర మైనార్టీ వ్యవహారాల సలహాదారుగా ఉంటున్న షరీఫ్ కు అనుచరుడుగా, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్, తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు లకు ఈయన సన్నిహితంగా ఉంటాడని ప్రచారం జరుగుతుంది. ఈ కారణాలతో ఆలీకి ఏంసి చైర్మన్ పదవి ఇచ్చే అవకాశాలు ఉన్నట్లు పలు పార్టీల నాయకులు చెబుతున్నారు.

# గ్రామ దేవతలకు సారె,చీరలు సమర్పణ



పాలకోడెరు,మేజర్ న్యూస్: పాలకోడేరు మండలం, మోగల్లు గ్రామంలో గ్రామదేవతలకు ఆషాడ మాసం పురస్కరించుకుని గ్రామస్తులు, భక్తులు ఆసాడ సారె, చీరలు శుక్రవారం సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సువాసిని స్త్రీలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీ పెన్నేరమ్మ, మారెమ్మ , శ్రీ గంగాలమ్మ అమ్మవార్లకు వివిధ రకాల పిండి వంటలు, మిఠాయిలు, చలివిడి, పానకాలు,సారే చీరలు సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ముందుగా తమ ఇల్ల వద్ద నుండి మంగళ వాయిద్యాల నడుమ గ్రామోత్సవంగా అమ్మవారి ఆలయాల వద్దకు చేరుకుని శ్రీ అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సారె చీరలు సమర్పించారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం : మంత్రి నిమ్మల

## - గ్రామీణ ప్రాంతాల్లో రూ.80 కోట్లతో సురక్షిత మంచి నీరు





**యలమంచిలి,మేజర్‌న్యూస్:** ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు.మండలంలోని బాడవ గ్రామంలో సుపరిపాలన, తొలి అడుగులో భాగంగా శుక్రవారం మంత్రి బాడవ గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలందరికీ స్వచ్ఛమైన మంచినీటిని అందించేందుకు నూటికి నూరు శాతం కృషి చేస్తున్నమన్నారు.పాలకొల్లు నియోజకవర్గంలో జలజీవన్ పథకం కింద రూ.80 కోట్లతో ప్రతి గ్రామంలో సురక్షిత మంచినీరు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు.ఏడాది పాలనలోనే సూపర్ సిక్స్‌హామీలు నెరవేర్చమన్నారు. అభివృద్ధి సంక్షేమాన్ని రెండు కళ్ళుగా భావించి సుపరిపాలనలో ముందుకు దూసుకుపోతున్నా మన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో దేశ ప్రధాని మోడీ సహాయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రగతి పథంలో పరుగులు తీస్తున్నాయన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేస్తున్నామన్నారు.అనంతరం టిడిపి పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వంలో జరిగినఅభివృద్ధిసంక్షేమాన్ని ప్రజలకువివరించారు. తొలుత గ్రామంలో రూ 39.60 లక్షలతో ఇంటర్నల్ సిమెంట్ రోడ్లను మంత్రి ప్రారంభించారు. ఎంఈఎన్ఆర్జిఎస్ –పిఆర్ నిధులు రూ.10 లక్షలుతో మంచినీటి సరఫరా పథకం పనులకు శంకుస్థాపన చేశారు. బాడవ గ్రామ పెద్దలు, వృద్ధులు, మహిళలు యువతీ యువకులు గ్రామస్తులు మంత్రికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో టిడిపి నేత అంగర రామ్మోహన్. సర్పంచ్ బాడవ రాయి దుర్గ,రాయి ఆంజనేయులు,ముచ్చర్ల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ రాయి రాధా,కొండ, తదితరులు పాల్గొన్నారు.

## నూజివీడులో ఘనంగా

# గురు పూర్ణిమ వేడుకలు



**నూజివీడు,మేజర్‌న్యూస్ :** శ్రీగురుపూర్ణిమవేడుకలు నూజివీడులో కనుల పండుగ జరిగాయి. వివిధ దేవాలయాలలు, వివిధ సంస్థలలో గురువులను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మిక విశ్వ గురువు సైంటిఫిక్ సెయింట్ పూర్ణ గురువులు శ్రీశ్రీశ్రీ గురుదేవుల దివ్య ఆశీస్సులతో శ్రీ విశ్వ గురు పూర్ణిమ వేడుకలు నిర్వహించారు. బిజెపి నూజివీడు పట్టణ అధ్యక్షురాలు మల్లెపూడి నాగరాణి ఆధ్వర్యంలో గురు పూర్ణిమ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా గురువారం స్థానిక సత్య నృత్యసంగీతకళాశాలలో జరిగిన గురుపూజోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య వేంపాటి మోహనరావు దంపతులను, తబలా వాయిద్య కళాకారుడు వి.మురళీ, యోగ కుమార్‌లను మల్లెపూడినాగరాణి,పార్టీ నాయకులు పూలమాలలు దుశాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎం. రాజశేఖర్, మాటూరి ప్రసాద్,పార్టీ రాష్ట్ర నాయకురాలు శివరాజు వసుంధరదేవి,నాయకులు దోసపాటి జగదీష్, దద్దనాల రవికిశోర్, సూర్య ప్రకాష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మామిడి కొమ్మ కత్తిరింపులపై రైతులకు అవగాహన

**- ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి ప్రియాంక**



**గొల్లగూడెం మేజర్‌న్యూస్:** మండల పరిధి నెక్కలం గొల్లగూడెం గ్రామంలో శుక్రవారం మామిడి రైతులకు కొమ్మ కత్తిరింపులపై అవగాహన కార్యక్రమాన్ని మండల ఉద్యానవన శాఖ అధికారిణి కె.జ్యోతి ప్రియాంక నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారిణి జ్యోతి ప్రియాంక మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు సూచించారు.కొమ్మ కత్తిరింపులు 5 సంవత్సరాల పైబడిన తోటలకు చేపట్టడం వలన గాలి వెలుతురు సూర్యరశ్మి తగిలేలా ఎండుకొమ్మలు, తెగుళ్ల పురుగులు ,ఆశించిన కొమ్మలను ఏటవాలుగా కత్తిరించి,తదుపరి కోచింగ్ సివోసి 3గ్రా.లు ఒక లీటర్నీళ్లలో, 10గ్రా యూరియా కలిపి ఒకక చెట్టుకి పిచికారి చేయాలని తెలిపారు.మామిడి కొమ్మ కత్తిరింపుల పథకం కింద కొమ్మ కత్తిరించేందుకు, సస్య రక్షణ చర్యలు చేపట్టేందుకు రైతుకు హెక్టారుకు రూ.20వే లు రాయితీ లభిస్తుందని,పునరుద్ధరణ చేసినట్లయితే హెక్టారుకు రూ.4వేలు లభిస్తుందని,రైతులందరూపైసూచనలు,సలహాలు పాటించవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎల్.రమేష్ ,గ్రామ టీడీపీ అధ్యక్షులు నరదల సాంబ య్యా,ఎంటీ అల్ఫోన్సా రాణి,వి హేచ్‌ఏరమేష్,మామిడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం



**కుక్కునూర్,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అర్థశాస్త్రం సబ్జెక్టుకు సంబంధించి అతిధి అధ్యాపక పోస్టు ఖాళీగా ఉందని అందుకు పీజీ ఎకనామిక్స్ పూర్తి చేసి 50 శాతం మార్కులు సాధించిన వారు ఈనెల15 మంగళవారం సాయంత్రం ఐదు గంటలలోపు దరఖాస్తులను కళాశాలలోఅందజేయాలని,ఈనెల17ఉదయం10 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని స్థానిక ప్రిన్సిపాల్ శ్రీనివాసరావుఒకప్రకటనలోవిలేకరులకు తెలియజేశారు.